# ప్రభుత్వ కార్యక్రమాలు వేగవంతం చేయాలి

- నెలవారీ సమీక్ష సమావేశంలో ఏపీ ఎం ప్రసాద్ రావు

సోంపేట జూలై 18(ఆంధ్రప్ర): ప్రభుత్వ కార్యక్రమాలు వేగవంతం చేయాలని నెలవారి సమీక్ష సమావేశంలో ఏపీఎం ప్రసాదరావు తెలియజేశారు. ఈ మేరకు శుక్రవారం సోంపేట వెలుగు కార్యాలయంలో జరిగిన నెలవారి సమీక్ష సమావేశంలో గ్రామ సంఘ సహాయకులు తోపాటుగా సిబ్బంది తో ప్రాజెక్టు మరియు ప్రభుత్వ కార్య క్రమాలు వేగవంతం దిశగా నెలవారి సమీక్షసమావేశాన్ని ఆయన నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది అంతమంది సమయపాలన పాటిం చాలని, ప్రాజెక్టు ప్రభుత్వం నిర్దేశించిన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ కార్యక్రమాలు ప్రతి పేద నిరుపేద మహిళలకు చేరే విధంగా పనిచేయాలని, ఎటువంటి నిర్లక్ష్యం అల సత్వం ఊహించకుండా నిర్ణీత సమయంలో ప్రాజెక్టు లక్ష్యాలు పూర్తి చేయాలని తద్వారా ప్రభుత్వంపై ప్రతి మహిళకు సంతృప్తిస్థితి పెరగాలని తెలియ జేశారు.

ప్రతి సంఘ స్థాయి,గ్రామ సంఘస్థాయి సమావేశాలకు సభ్యుల హాజరు నూరు శాతం ఉండాలని తద్వారా ప్రభుత్వ కార్యక్రమాలు ప్రాజెక్టు కార్యక్రమాలు ప్రతి మహిళకు చేరుతాయని పేర్కొన్నారు.సంఘాలకు ఇచ్చే రుణాలు డాక్యుమెంట్లు సభ్యులతో సిబ్బంది స్వయంగా పరిశీలించి, ఏ సభ్యురాలు ఎంత రుణం తీసుకున్నారు. ఏ జీవనోపాధికి ఉపయోగి స్తున్నారు క్షుణ్ణంగా పరిశీలించి డాక్యుమెంట్లు అందించాలని సూచించారు. స్వయం శక్తి సంఘానికి, గ్రామ సంఘానికి, మండల సమైక్య మనుగడకు రుణాల రికవరీ 100 శాతం ఉండాలి, రుణాల రికవరీలో, ప్రాజెక్టు కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్లడంలో వెనుకబడిన సిబ్బందిపై చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. సంఘస్థాయి గ్రామ సంఘస్థాయి లావాదేవీలు అన్ని ఆన్లైన్లో ఎప్పటికప్పుడు పొందుపరిచి, మాన్యువల్ గా పుస్తక నిర్వహణ ఏ రోజుకు ఆరోజు పూర్తి చేయాలని తెలియజేశారు. జూలై 19 జరగబోవు 3వ శనివారం స్వచ్ఛ



ఆంధ్ర,స్వర్ణాంధ్ర (ఎస్ ఏ ఎస్ ఏ) కార్యక్రమాలు ప్రతి గ్రామంలో మహిళలతో ప్రతిజ్ఞ చేయించి, గ్రామంలో పరిసరాలు పరిశుభ్రత ప్లాస్టిక్ నివారణ,స్టాప్ డయోరియాకు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించాలి. గ్రామీణ ప్రాంతాలలో జీవనోపాదుల కార్యక్రమాల మీద ప్రధానంగా మునగా, బొప్పాయి ఎక్కువగా నాటే విధంగా కొబ్బరి ఆధారిత ఉత్పత్తులు తయారు చేసే విధంగా అలాగే చిరుధాన్యాల ఆవశ్యకత గురించి, పెరటి తోటలో పెంపకం పెంపకం గురించి అందరూ చేపట్టే విధంగా అవగాహన కల్పించాలని ప్రస్తుతం రుణాలు శ్రీనిధి, గ్రామ సంఘం, బ్యాంక్ రుణాలు, రైతు ఉత్పత్తిదారుల సమైక్య ద్వారా రుణాలు అందుబాటులో ఉన్నందున అర్హులైన సభ్యులందరికీ సంఘ సమావేశాలు ఏర్పాటు చేసి వెంటనే రుణ దరఖాస్తులు తయారు చేయాలని తెలియజేశారు. ఈ సమీక్ష సమావేశంలో ఏటీఎం ఎస్ ప్రసాదరావు, సెర్ప్, మండల సమైక్య అధ్యక్షురాలు బి జానకి, సీసీలు శ్రీనివాసరావు, పాపారావు,గణపతి రావు,శ్రీను, ఆఫీస్ అకౌంటెంట్లు భారతి , రాజేశ్వరి 52 మంది గ్రామ సంఘ సహాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో గుప్పించిన హామీలు అమలు చేయాలి

- ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు



సోంపేట జూలై 18 (ఆంధ్రప్రభ) :ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సోంపేట ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రమాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న బాబు షూరిటీ మోసం గ్యారంటీ ప్రోగ్రామును సోంపే ట పట్టణంలో గల శ్రీ చౌడేశ్వరి కళ్యాణ మండపం నందు ఆదివారం(రేపు) సాయంత్రం 3 గంటలకు నిర్వహించబడునని వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ప్రతినిధి తడక జోగారావు, వైస్సార్సీపీ మండల అధ్యక్షుడు ప్రముఖ న్యాయవాది శిలాగాణ భాస్కరరావు, ఎంపీటీసీ సభ్యులు పొడుగు కామేష్, పిన్నింటి రేఖారావు, టౌన్ ప్రెసిడెంట్ జక్కం రమేష్, ఉప్పలం సర్పంచ్ బట్టి మాధవరావు, సోంపేట వైస్ సర్పంచ్ లు పొందూరు సిర్మా, బంగారు గిరీష్, వార్డు మెంబెర్స్, కింతలి భీమా, తోట ఢిల్లీ, బతకల మోహనరావు, రౌతు విశ్వనాధం, ఇచ్ఛాపురం నియోజకవర్గ డాక్టర్ సెల్ అధ్యక్షుడు తేజ పట్నాయక్, తెల్లి వైకుంటరావు, కె. శ్రీను, వివిన్ నెహ్రూ, బతకల సతీష్, కవిరాజు, రెల్ల గోపాల్ పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

- మహిళా చట్టాలపై అవగాహన
- ఎస్సై హరిబాబు నాయుడు

సోంపేట జూలై 18 (ఆంధ్రప్ర) : మహిళలకు రక్షణ చట్టాలపై బారువ ఎస్సై హరి బాబు నాయుడు గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ మేరకు శుక్రవారం జీడి పుట్టుగా గ్రామంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో బారువ ఎస్సై హరిబాబు నాయుడు మహిళలతో మాట్లాడుతూ చట్టాలపై అవగాహన ఉంటే భవిష్యత్తు బంగారుమవుతుందని మహిళలకు రక్షణకు సంబంధించి పలు చట్టాలపై స్థాయిలో అవగాహన కల్పిస్తూ శక్తి యాప్ కోసం వాటి ప్రత్యేకత ప్రయోజనం కోసం వివరిస్తూ పలువురు మహిళలు మొబైల్లో శక్తి యాప్ ను బారువ పోలీస్ సిబ్బంది డౌన్లోడ్ చేశారు. నేడు సమాజంలో జరుగుతున్న మోసాలు ఇతర విషయాలపై గ్రామస్తులకు తెలియజేస్తూ ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండి గ్రామాల్లోకి అపరిచితులు ఎవరైనా క నిపిస్తే పోలీసులకు సమాచారం అందజేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాలు వాడడం వలన కలిగే ఆరోగ్య సమస్యలు తెలియజేస్తూ ఎవరైనా



గంజాయి విక్రయాలుతో పాటుగా సేవించిన తమకు సమాచారం అందజేయాలని గ్రామస్తులకు కోరారు. ఏ మార్పు అయినా అది ఇంటి నుండే మొదలవ్వాలని మీ ఇంటిలో ఉండే పిల్లలు అలవాట్లు పరిశీలించాలని చెడు ప్రవర్తన కలిగిన వారితో దూరంగా ఉండేటట్లు చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బారువ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# నేడు బాబు షూరిటీ మోసం గ్యారంటీ విస్తృతస్థాయి సమావేశం

సారవకోట జూలై 18( ఆంధ్రప్ర) రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సూచనల మేరకు శనివారం ఉదయం 9.00 గంటలకు సారవకోట మండలం అలుదు గ్రామం వి బి కె క న్వెన్షన్ హాల్ లో శనివారం నాడు జరగబోయే బాబు షూరిటీ - మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నరసన్నపేట వైసిపి యువ నాయకుడు పోలాకి జడ్పిటిసి ధర్మాన కృష్ణ చైతన్య కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు మండల వైసీపీ ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ డి ఎల్ డి ఏ అధ్యక్షులు నక్క తులసి దాస్, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు బొంగు కొండయ్య సర్పంచులు బాడన కృష్ణ, కోరుకొండ శంకర్ బాబు, ఇసై షణ్ముఖరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గునుపురం రామారావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యాళ్ల శ్యామసుందర్రావు, పల్లి కృష్ణ, పారశిల్లి తేజేశ్వరరావు, రావాడ శ్రీనివాసరావు, కత్తిరి అప ్పలనాయుడు, యడ్ల రంగారావు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ లేఔట్లతో సాగునీటికి ఇబ్బందులు

- తహసిల్దార్‌కు ఫిర్యాదు చేసిన రైతులు



సోంపేట జూలై 18 (ఆంధ్రప్ర): సోంపేట పట్టణం పరిధిలో అక్ర మ లేఔట్ వేస్తూ సాగు నీటి ప్రధాన కాలు వాల ను చెరువుల ను ఆక్ర మించి వ్యవసాయానికి ఇబ్బందులు కల్పి స్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సోంపేట తహసిల్దార్ అప్పలస్వామికి పలువురు రైతులు ఫిర్యాదు చేశారు ఈ మేరకు శుక్రవారం బిరుసువాడ సమీపంలో కొత్త బంధ చెరువు మధ్యలో సిమెంటు కట్టడాలు కట్టి చెరువును ఆక్రమించుకొని చెరువు నీరు పొలాలకు రాకుండా ఆక్రమణదారులు రైతందానికి ఇబ్బందులు కలిగిస్తున్నారని తక్షణమే ఆక్రమణ తొలగించి వ్యవసాయ భూములకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని సోంపేట తహసిల్దార్ అప్పలస్వామికి బిరుసువాడ రైతాంగ ప్రతినిధులు తోట ఢిల్లీరావు ,ఎం. చిన్నారావు, దేవాడ పోట్టమ్మ, దూగాన ముకుందరావు బాలరాజు ఉదయ్ కుమార్, హేమచంద్ర రావు, తో పాటుగా పలువురు రైతులు కోరారు.

# రోడ్లుపై విచ్చలవిడిగా చెత్త పారబోయవద్దు



వజ్రపుకొత్తూరు, జులై 18 (ఆంధ్రప్రభ ) : నువ్వలరేవులో గ్రామస్తులు, విద్యార్థులతో కలిసి వినూత్న కార్యక్రమం చేపట్టారు. నువ్వలరేవు రోడ్లు పై విచ్చలవిడిగా చెత్త పారబోస్తుండడంతో పారిశుధ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ప్రస్తుతం వర్షాకాలంలో సీజనల్ వ్యాదులు వ్యాపించే ప్రమాదం ఉన్నందున చెత్త ను వీధులలో తిరిగే ట్రాక్టరు లో వేయాలని కోరుతూ ప్ల కార్డులతో గ్రామంలో ప్రదర్శన చేసారు. వీధిలో చెత్త వేయడం వలన వచ్చే అనారోగ్య సమస్యలపై ప్రజలకు అవగా హన కలిగించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మువ్వల పూర్ణచంద్రరావు, మాజీ ఎంపీటీసీ లు బి. ఆనంద్, వెంకటేష్, మాజీ కోఅప్సన్ సభ్యులు కదంబాల వెంకట రమణ, మహిళా అధ్యక్షురాలు చొంపమ్మ, కార్యదర్శి ఉష, బీమా పాల్గొన్నారు.


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం: 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ-110025 సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరి యు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 29-జులై-2025న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 103942513749 | పాలవలస సురేష్ |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

కెనరా బ్యాంక్ Canara Bank | ప్రాంతీయ కార్యాలయం విజయనగరం జిల్లా, ఆంధ్రప్రదేశ్. | బంగారు ఆభరణముల వేలం ప్రకటన

**ఇ-వేలం ద్వారా బంగారు ఆభరణములు అమ్మకం**
https://egold.auctiontiger.net

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా ఈ క్రింది పేర్కొనబడిన ఖాతాదారులు, దిగువ తెలిపిన **కెనరా బ్యాంకు బ్రాంచ్‌లలో** బంగారు నగలు తాకట్టు పెట్టి, ఋణం పొందిన క్రింది ఖాతాదారులు గడువు మీరిననూ, ఋణములు చెల్లించాల్సిందిగా బ్యాంకు వారు పలుమార్లు కోరిననూ, వారు తమ బాకీలు చెల్లించలేదు. ఋణము బకాయి అయినందున సదరు బంగారు నగలను https://egold.auctiontiger.net ద్వారా **05.08.2025వ తేదీన ఆన్‌లైన్ ఇ-వేలం వేసి** వారి పేరున ఉన్న బకాయిలు జమకట్టుకొనబడును. ఈ ఖాతాదారులలో ఎవరికైననూ బ్యాంకు వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా చివరగా తెలియజేయడమైనది. వేలము వేసినా బకాయిలు రద్దుకాని యెడల వారిపై చట్టరీత్యా తగుచర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును మరియు వేలము తదితర ఖర్చులు వారి ఖాతాలకు వ్రాయబడును. ఈ దిగువ ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

| నెం. | ఖాతా నెంబరు | ఖాతాదారుని పేరు మరియు చిరునామా | నికర బరువు |
|---|---|---|---|
| | | శ్రీకాకుళం-1 బ్రాంచ్ (1837), శ్రీకాకుళం జిల్లా, ఫోన్: 7569169665. ధరావత్తు (ఇ.ఎం.డి) సొమ్ము జమచేయవలిసిన అకౌంట్ నెం. 209272434, IFSC: CNRB0001837 | |
| 1 | 180355945068 | పూట సత్యనారాయణ, తండ్రి : లచ్చన్న, హెచ్ నెం.1-63, చింతాల, బడపంజ, ఎల్ ఎన్ పేట, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్-532458 | 22.00 గ్రా॥ |
| 2 | 180403128612 | | 163.50 గ్రా॥ |

వేలం నియమనిబంధనలు: (1) పై ఖాతాదారులలో ఎవరికైనా మా బ్యాంకు నందు ఇంకనూ అప్పులు వున్నచో, వేలం ద్వారా మిగిలిన సొమ్మును ఆ ఖాతాకు సర్దుబాటు చేయబడును. (2) ఖాతాదారులు సదరు గడువులోగా రుణం చెల్లించి మీ బంగారు నగలను విడిపించుకోవాలని చివరగా మరొకసారి కోరడమైనది. లేని యెడల **తేది 05.08.2025 మంగళవారం రోజున మ॥ 12.00 గం.ల నుండి మ॥ 3.00 గం.ల వరకు** https://egold.auctiontiger.net **ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం వేయబడును.** (3) వేలంలో పాల్గొనదలచిన వారు రూ. 25,000/- ధరావత్తు సొమ్మును **తేది 04.08.2025 సా॥ 4 గం.లోపు పైన తెలిపిన సంబంధిత బ్రాంచ్ కలెక్షన్ అకౌంట్ నెం.కు** చెల్లించి వేలంలో పాల్గొనవచ్చును. (4) వేలంలో పాల్గొన్నవారు పై వస్తువుల విలువ పరిమాణము, నాణ్యత కొరకు ఎటువంటి వివాదములకు బ్యాంకు బాధ్యత వహించదు. (5) హెచ్చుపాటదారుడు మొత్తం పాట సొమ్మును అదేరోజు చెల్లించి వస్తువులను పొందవలెను. లేనియెడల ధరావత్తు సొమ్ము కోల్పోవుదురు. (6) జిఎస్‌టి మరియు ఇతర ట్యాక్స్‌లు పాటదారుడే భరించవలెను. (7) ఏకారణం చూపకుండానే వేలం షరతులు మార్చుటకు, వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి సర్వహక్కులు కలిగియున్నవి. (8) **మరిన్ని వివరములకు ఫోన్: 75691 69665** సంప్రదించండి మరియు సవివరమైన నియమనిబంధనల కొరకు https://egold.auctiontiger.net చూడండి.

తేది: 18.07.2025, ప్రదేశం: విజయనగరం

సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్